
GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 261 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 21-03-2025 | పేజీలు : 3

# నేటినుంచి పదో తరగతి పరీక్షలు





- 2,650 పరీక్షా కేంద్రాలు
- 5,09,403 మంది విద్యార్థులు

**టీమీడియా, మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతికి పరీక్షల కోసం 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన 11,547 పాఠశాలల నుంచి 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 2,58,895 మంది అబ్బాయిలు, 2,50,508 మంది అమ్మాయిలు ఉన్నారు. పదో పరీక్షల నిర్వహణలో భాగంగా 2,650 మంది సీఎస్ లు, డీవోలను, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఇప్పటికే పాఠశాలల ద్వారా విద్యార్థులకు హాల్ టికెట్ల జారీ చేసిన ఎగ్జామినేషన్ విభాగం.. అందని స్టూడెంట్స్ నేరుగా వారి హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది. ఒక్క నిమిషం నిబంధనతో విద్యార్థులు చివరి నిమిషంలో ఉరుకులు పరుగులు తీస్తుండడం మరి కొంతమంది పరీక్షలు మిస్ అవుతుండడంతో ఈసారి విద్యార్థులకు ఊరటనిచ్చింది స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం. ఈసారి నుంచి విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరీక్ష నిర్ణీత సమయం కంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. అంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే, విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రానికివెళ్లి ఇబ్బంది పడటంకంటే.. అరగంట

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతికి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందుకోసం 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన 11,547 పాఠశాలల నుంచి 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 2,58,895 మంది అబ్బాయిలు, 2,50,508 మంది అమ్మాయిలు.. రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. అయితే, కాంపోజిట్ కోర్సు లో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుండగా.. సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. అయితే, కాంపోజిట్ కోర్సు లో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుండగా.. సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు. పరీక్షల కోసం 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన 11,547 పాఠశాలల నుంచి 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 2,58,895 మంది అబ్బాయిలు, 2,50,508 మంది అమ్మాయిలు ఉన్నారు. పదో పరీక్షల నిర్వహణలో భాగంగా 2,650 మంది సీఎస్ లు, డీవోలను, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఇప్పటికే పాఠశాలల ద్వారా విద్యార్థులకు హాల్ టికెట్ల జారీ చేసిన ఎగ్జామినేషన్ విభాగం.. అందని స్టూడెంట్స్ నేరుగా వారి హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది.

ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుంటే టెన్షన్ లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. ఒక్క నిమిషం నిబంధనతో విద్యార్థులు చివరి నిమిషంలో ఉరుకులు పరుగులు తీస్తుండడం మరి కొంతమంది పరీక్షలు మిస్ అవుతుండడంతో ఈసారి విద్యార్థులకు ఊరటనిచ్చింది స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం. ఈసారి నుంచి విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరీక్ష నిర్ణీత సమయం కంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. అంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే, విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రానికివెళ్లి ఇబ్బంది పడటంకంటే.. అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుంటే టెన్షన్ లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.పరీక్ష కేంద్రాలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు దాంతోపాటు పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. మాల్ ప్రాక్టీస్ లేదా ఇతరత్రా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. ప్రతి పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ఆఫీస్ రూమ్ లో ఒక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడ హైదరాబాద్లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ లోని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గార్డెన్స్ తీసుకొని రావద్దని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే ప్రశ్న పత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ను విద్యాశాఖ ముద్రించింది. పరీక్ష కేంద్రాలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు దాంతోపాటు పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. మాల్ ప్రాక్టీస్ లేదా ఇతరత్రా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. ప్రతి పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ఆఫీస్ రూమ్ లో ఒక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడ హైదరాబాద్లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ లోని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గార్డెన్స్ తీసుకొని రావద్దని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే ప్రశ్న పత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ను విద్యాశాఖ ముద్రించింది.పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రా వద్దని విద్యాశాఖ సూచించింద. విద్యార్థులు హాల్ టికెట్ పెన్, పెన్సిల్, పాడ్, ఎరేజర్, జమిట్రిక్ పరికరాలు మాత్రమే తీసుకొని రావాలి. పరీక్ష ప్రశ్నాపత్రం ఇచ్చిన వెంటనే ప్రతి పేపర్ పై విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్ రాయాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ షీట్ ఇచ్చిన తర్వాత ఆన్సర్ షీట్ పై మాత్రం ఎలాంటి నెంబర్లు పేరు వివరాలు సంకేతాలు లాంటివి రాయొద్దని విద్యాశాఖ సూచించింది. పరీక్షా సమయం పూర్తయ్యే వరకు ఎగ్జామ్ హాల్లోనే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రా వద్దని విద్యాశాఖ సూచించింద. విద్యార్థులు హాల్ టికెట్ పెన్, పెన్సిల్, పాడ్, ఎరేజర్, జమిట్రిక్ పరికరాలు మాత్రమే తీసుకొని రావాలి. పరీక్ష ప్రశ్నాపత్రం ఇచ్చిన వెంటనే ప్రతి పేపర్ పై విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్ రాయాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ షీట్ ఇచ్చిన తర్వాత ఆన్సర్ షీట్ పై మాత్రం ఎలాంటి నెంబర్లు పేరు వివరాలు సంకేతాలు లాంటివి రాయొద్దని విద్యాశాఖ సూచించింది. పరీక్షా సమయం పూర్తయ్యే వరకు ఎగ్జామ్ హాల్లోనే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# నెల రోజుల్లో గ్రూప్ ఉద్యోగాల నియామకాలు

- 922 మందికి కారుణ్య నియామక పత్రాలు
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేత



**టీమిడియా, మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**
సీఎం పదవి చేపట్టడం కన్నా జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన 'ప్రజా పాలనలో కొలువుల పండుగ' కార్యక్రమంలో పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ఆయన ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు సీఎం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఏడాదిలోనే 59,000 ఉద్యోగాలు ఇచ్చాం : కారుణ్య నియామకాలు మీ హక్కు అని, గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పది సంవత్సరాలు నష్టపోయారని సీఎం రేవంత్ అన్నారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని, పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని, నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, అందుకే ఏడాదిలోనే 59,000 ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.బిల్డ్‌నౌ వెబ్‌సైట్లో అప్లై చేయాల్సిందే : నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్?ఎస్ ఓడిపోయిందని, తమకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్?ఎస్?ను ఓడించారని అన్నారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు బీఆర్?ఎస్?కు లేదని, నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చానని, పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చామని, 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని తెలిపారు. గతంలో పేదలకు వేరుగా పెద్దలకు వేరుగా నిర్మాణ అనుమతులు ఉండేవని, ఇప్పుడు ఎంత పెద్దోడైనా బిల్డ్ నౌ వెబ్‌సైట్లో అప్లై చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు.

**మెక్‌డొనాల్డ్ కంపెనీ వచ్చింది**
ఏపీలో టీటీడీ ఉంటే, మనకు వైటీడీ ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిసారీ దర్శనాల కోసం వాళ్లను అడుక్కోవడం ఎందుకని, మనకు యాదగిరిగుట్ట లేదా భద్రాచలం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణకు అద్భుతమైన సాంస్కృతిక వారసత్వం ఉందని, మన ప్రాంతాలను మనం అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. సిలికాన్‌వాలీయే ఇప్పుడు తెలంగాణవైపు చూస్తోందని, నిన్ననే మెక్‌డొనాల్డ్ కంపెనీ వచ్చిందని వెల్లడించారు.

### డిసెంబర్ వరకు ప్రజల్లోనే
# వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర
### ప్రస్తుతం జిల్లాల పర్యటనలన్న కేటీఆర్




**టీమిడియా, మార్చి20,సూర్యాపేట :**
బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్లు ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేట లో మీడియా ప్రతినిధులతో ఇష్టా గోష్టిగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధం అవుతున్నానని, అధినేత కేసీఆర్ అనుమతితో వచ్చే ఏడాది పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.

**బీఆర్ఎస్‌కు అద్భుత స్పందన**
ప్రస్తుతం తాను జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీఆర్, డిసెంబర్ వరకు పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. బీఆర్ఎస్ రజతోత్సవాలతో పాటు శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీల ఏర్పాటు సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగ సభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు.

# వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

- సీఎం చంద్రబాబు
- అసమానతలపై ఇంకా పోరాటం



**టీమిడియా, మార్చి20, అమరావతి :**
బుడగజంగం కులాన్ని ఎస్సీల్లో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పామన్నారు. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టంచేశారు. అసెంబ్లీలో సీఎం ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు.అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పినట్లు చంద్రబాబు వివరించారు. అదేవిధంగా జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుందన్నారు. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా

మిగతా 3లో..

# యూకే పార్లమెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి
### లైవ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ప్రదానం




**టీమిడియా, మార్చి20, ఢిల్లీ :**
మెగాస్టార్ చిరంజీవి యూకే పార్లమెంట్‌లో ప్రతిష్ఠాత్మక లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. మార్చి 19న లండన్‌లోని పార్లమెంట్ భవనంలో చిరుకు బ్రిడ్జ్ ఇండియా (లండన్ వేదికగా పనిచేసే ప్రవాస భారతీయుల థింక్? ట్యాంక్) సంస్థ ఈ అవార్డు ప్రదానం చేసింది. ఈ ఈవెంట్?లో యూకే ఎంపీలు నవేంధు మిశ్ర, సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్?మెన్ పాల్గొన్నారు. సినిమా ఇండస్ట్రీకి అందించిన సేవలకుగానూ ఆయనను ఈ అవార్డు లభించింది.

**గర్వంగా ఉంది : పవన్ :** కాగా, ఇంతటి అరుదైన సత్కారం దక్కించుకున్న చిరుకు ఆయన తమ్ముడు పవర్?స్టార్ పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నానని చెప్పారు. ఈ పురస్కారం ఆయనకెంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకుని తామందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటున్నానంటూ పవన్ ఎక్స్?లో రాసుకొచ్చారు.

**అవార్డుల వెల్లువ :** ఇప్పటివరకూ చిరు 3 నంది అవార్డులు, 9 ఫిలింఫేర్?లతో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలను స్వీకరించారు. సినీ రంగానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం 2006లో ఆయనకు పద్మభూషణ్ అలాగే 2024లో పద్మవిభూషణ్ అందించి గౌరవించింది. రీసెంట్?గా ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. 156 చిత్రాలు- 537 పాటలు- 24 వేల స్టెప్పులతో అలరించినందుకు చిరుకు ఈ రికార్డు దక్కడం విశేషం.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
### 30 మంది నక్సల్స్ హతం



**టీమిడియా, మార్చి20,బీజాపూర్ :**
ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఒకేరోజు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్?లో 26మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీనష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఘటనాస్థలిలో 26 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**భద్రతాదళాల భారీ విజయం**
ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో భద్రతాదళాలు భారీ విజయం సాధించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని అన్నారు. 'నక్సల్ ముక్త భారత్ అభియాన్' దిశలో పెద్ద విజయం సాధించినట్లు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అమిత్ షా పోస్టు చేశారు. లొంగిపోవాలని ఇచ్చిన పిలుపును పెడచెవిన పెట్టిన మావోయిస్టుల పట్ల కఠినంగా వ్యవహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్ రహితంగా ఉంటుందని అమిత్‌షా విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేడు ఒకే వేదికపై రాజకీయ శత్రువులు
- తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర సన్నివేశం

3లో..


# మంథనికి రండి భగవద్గీత చదవండి

- **5000 మందితో గీతా పారాయణం**



**టీ మీడియా, మార్చి 20, మంథని:**
మంథని శివకిరణ్ గార్డెన్స్ లో ఈనెల 23న ఆదివారం గీత పారాయణంలో మంథని నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపకులు మంతెన శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో 665 రోజులుగా నిత్య గీతా పారాయణం జరుగుతుండడం గొప్ప విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలు గీత యజ్ఞం జరగడం అరుదైన విషయమని అన్నారు. ఈ భగవద్గీత విజయోత్సవ పండుగకు శ్రీ వ్యాస ఆశ్రమ గురు పరంపర చెందిన పూజ్య శ్రీహరి మౌన స్వామి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, అసంగానంద స్వామి, పరబ్రహ్మ నందగిరి స్వామి, సత్యానందగిరి స్వామి, వేణుమాధవ్ గురూజీ, ముక్తానంద స్వామి, దయానంద స్వామి హాజరవుతున్నారని తెలిపారు. వారి ప్రవచనాలు విని తరించాలని సూచించారు. తెలంగాణలోని 70 ప్రాంతాల నుంచి గీతా పారాయణ యజ్ఞానికి అతిథులు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నారని అన్నారు. ఉత్సవ సమితి అధ్యక్షునిగా ఒడ్నాల శ్రీనివాస్ ను ఎన్నుకున్నామని తెలిపారు. విశ్వవ్యాప్తంగా ఎక్కడ జరగని ఈ కార్యక్రమం మంథనిలో ఘనంగా జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈనెల 23న ఉదయం 8:30 కు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయము నుండి ఊరేగింపు బయలుదేరుతుందని అన్నారు. ఈ విజయోత్సవంలో గీతా పారాయణం భక్తులంతా పాల్గొని మోక్ష ప్రాప్తి పొందాలని పిలుపునిచ్చారు. మంథని మాజీ సర్పంచ్, గీత ఉత్సవ సమితి అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూవేదాలకు నిలయమైన మంథనిలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. మంథనిలో శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, చిలప్ప గారి రాజన్న దంపతులు హాజరవుతున్నారని తెలిపారు. భగవద్గీత విజయోత్సవ కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుంచి 70 గ్రామాల ప్రజలు తరలివస్తున్నారని అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ యాజమాన్యం కూడా ఈ కార్యక్రమాన్ని తిలకించి నమోదు చేయడానికి వస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ప్రజలు అందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు శివకిరణ్ గార్డెన్ ను ఉచితంగా ఇస్తున్న సిఎల్ రాజం దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం చేయాలని ప్రోత్సహించిన సీతారామ సేవా సగం వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీకి,పార్వతి టీచర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మంత్రపురి యశస్సును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ సభ్యులు కృష్ణమూర్తి మాడిశెట్టి సత్యనారాయణ, కొండ మేన అశోక్ కుమార్, సనాతన ధర్మ ప్రచార సమితి ప్రచారక్ బండారి సురేష్, పుప్పాల విక్రమసింహా, మంతెన శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్ గుప్తా, ఒడ్నాల శ్రీనివాస్ మేడకొని రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.

# కళలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి




**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**
కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయనీ కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు,వనపర్తి ప్రజా వైద్యశాల డైరెక్టర్ డా.యల్.మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాలని కళలు వారిలో ఏకాగ్రతను పెంచే ఆలోచనా శక్తిని పెంచుతాయని అన్నారు. అలాగే బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు తమ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారని సూచించారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు అందించిన చేయూతను అతిథులు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, దుస్తులు, నోట్ బుక్ లు ఉచితంగా అందిస్తోందని పాఠశాలలను బలోపేత%శీ% చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ సహరించాలని తమ అభిప్రాయాన్ని వెలి బుచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈనాటి కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, డిసిఇబి సెక్రటరీ యస్. చంద్ర శేఖర్, ఎసిజిఇ గణేష్ కుమార్,ఎంఇఒ లు జయరాములు, మద్దిలేటి,శ్రీనివాస్ గౌడ్,ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వరప్రసాద్ రావు,సూర శేఖర్,మహిపాల్ రెడ్డి,నరసింహ గౌడ్, ఈశ్వర్ రెడ్డి,మైనోద్దీన్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి,స్వరాజ్యం బాబు, విక్రమ్ గౌడ్, ఆనంద్, బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడే వారిపై పెనాల్టీ



**టీ మీడియా, మార్చి 20, మేడ్చల్:**
గురువారం రోజు మున్సిపల్ కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో బాగంగా కిరాణాషాపులు హోటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ (120 మైక్రోన్) కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హోటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ 26,500/- పెనాలిటి విధించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**



రంజాన్ పండుగ మాసం సందర్భంగా వనపర్తి పట్టణం 22వ వార్డులో మదర్స మజీద్( పాత ఈద్గా మజీద్) లో మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేయడం జరిగింది.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని మైనార్టీ సోదరులకు ఫ్రూట్స్ తినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ నక్క రాములు యాదయ్య, శరవంద, జంపన్న , వినోద్, గోపాల్పేట్ మండల్ ఇన్చార్జి సత్యశిల రెడ్డి, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి ,రాజు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎండి రహీం, ఆయుబ్ ఖాన్, ఇర్ఫాన్ పాషా, రఫిక్, ఖాదర్, లతీఫ్, ఫజల్ ఖాజా, బాబా, జహంగీర్, అస్లాం, సమీర్, నవీన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల మోసాల తీరు పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఐ గడ్డం మల్లేష్

**టీ మీడియా, మార్చి 20, మేడ్చల్:**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ది ఆదర్శ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో" ఆర్థిక నేరగాళ్లు చేసే విధానము మనము తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సైబర్ ఆర్థిక నేరగాళ్ల మోసాల తీరు" అనే పుస్తకాన్ని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గడ్డం మల్లేష్ వారి స్టేషన్లో పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన సైబర్ క్రైమ్ మోసాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను సూచించినారు. కార్యక్రమంలో ఆదర్శ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎన్.వి. రమణ, సాపూర్ నగర్ మేనేజర్ యాదగిరి, బోయినపల్లి బ్రాంచ్ అధికారి పడకంటి వెంకటేశం, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్**

**టీమిడియా, మార్చి20,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్129 షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "దావత్ - ఇ - ఇఫ్తార్" కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**
పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నుంచి విద్యా శాఖ కార్యదర్శి యోగిత రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవిన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు తప్పని సరిగా హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని, స్మార్ట్ వాచెస్ మొబైల్ ఫోన్స్ వంటివి తీసుకురావద్దని సూచించారు. అదే విధంగా, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సహా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఇందుకోసం మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సి సెక్షన్ సూపర్డెంట్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణమాదిగ పటానికి పాలాభిషేకం

**టీ మీడియా మార్చి 20 ఆత్మకూరు :**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపి వర్గీకరణ విజయం సాధించినందుకుఆత్మకూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు దండు రామకృష్ణ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లాప్రధాన కార్యదర్శి ఎనుములసోంబాబు, మదనపురం ఇంచార్జ్ అజ్జపాగా మాసన్న, గాలిపంపు శ్రీనివాసులు, కిషోర్కుమార్బాలమన్యం, టి జానకి రాములు శ్రీనివాసులు ఆంజనేయులు హోటల్ పరమేష్ కర్రె శీను,ఇనుముల అనిల్, బాలకిష్టన్న అమాలి చిన్న పండ్ల బుచ్చన్నచందు,శివ,హమాలి రాజు, కావలిచినరాయుడు, శేఖర్బైని కురుమన్నపల్లెకాడి శీనుతిత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.



# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా .మార్చి 20. చిన్నచింతకుంట:**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం దామగ్నపూర్ గ్రామంలో దేవరకద్ర మండలంకు చెందిన పలువురికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి అనంతరం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.తదనంతరం శ్రీ.శ్రీ.శ్రీ. కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద రాజగోపురం ముందు షెడ్డు నిర్మాణం సంబంధించిన స్థలాన్ని పరిశీలించరు.




# నర్సరీనీ తనిఖీ చేసిన అధికారులు

**టీ మీడియా, మార్చి 20, చిన్నంబావి:**
చిన్నంబాయి మండలంలోని వెల్లగొండ గ్రామంలో ఎమ్ పి డి ఓ రమణారావు నర్సరీని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా నర్సరీలో మొలకెత్తని విత్తనాల ప్యాకెట్లను తీసివేసి వాటి స్థానంలో మొలకలు వచ్చిన విత్తనాల ప్యాకెట్లను పెట్టమని చెప్పడం జరిగింది. అనంతరం వెలగొండ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, ఎ పి ఓ, టీ ఎ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**టీ మీడియా ,మార్చి 20, కొత్తకోట:**
దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం రామనంత పూర్ మదనాపురం మండలం దంతనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే రామనంతపూర్ గ్రామంలో 3 కోట్ల 50లక్షల రూపాయలతో మంజూరైన 70 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు దంతనూరు గ్రామంలో 3 కోట్ల 60 లక్షల ఇళ్ల నిర్మాణాల సంబంధించి నేడు నిర్వహించిన భూమి పూజ, సిసి రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**
మార్చిప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 70 చెక్కులను 20 లక్షల 86 వేల రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. సకాలంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసినందుకు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వానికి ,చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్. వనపర్తి మండల్ , రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ అధ్యక్షుడు పురుషోత్తం , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబా, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగార్జున,జానంపేట నాగరాజు, అబ్దుల్లా, గోవింద్, రాఘవేంద్ర రెడ్డి, గోవర్ధన్ ,విక్రమ్ రెడ్డి, శీను, తదితరులు పాల్గొన్నారు.

# కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ ఎంపీలు భేటీ



**టీ మీడియా, మార్చి 20, మేడ్చల్:**
పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కే.సి. వేణుగోపాల్ ని కలసి బడ్జెట్, బీసీ కుల గణన, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వంటి కీలక అంశాలతో పాటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాల అమలు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై కీలక చర్చలు జరిగాయి.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**
ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా సమయం దొరికినప్పుడల్లా వాకింగ్,రన్నింగ్,యోగ చేయాలి. 40 సంవత్సరాల పైబడిన వారు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి అపర్ణ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో ఉన్నత అధికారి నుండి హోంగార్డ్స్ వరకు ఈసీజీ, బిపి, షుగర్ పరీక్ష, పల్స్ రేట్, 2డి ఎకో, కంటి, ఎక్సరే, 252 రకాల రక్త పరీక్షలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో పోలీసు శాఖ బలోపేతానికి ఎంతో సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఏఆర్ విభాగానికి సంబంధించిన హెడ్ క్వార్టర్ నిర్మాణానికి అడిగిన వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేశారని, అదేవిధంగా డిఎస్పి భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సహకరిస్తున్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు.జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనిక్, కార్డియాలాజి, ఈఎన్టటీ, డెర్మటాలజీ, ఆప్తమాలజీ పీడియాట్రిషన్, డెంటల్, లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన యశోద ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ డాక్టర్లను ఎస్పీ శాలువతో సన్మానించారు.పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 750 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమా మహేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి అపర్ణ, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, జిల్లా వైద్యాధికారి, శ్రీనివాసులు, వనపర్తి సిఐ, కృష్ణ,కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, డాక్టర్ పిజె, బాబు, డాక్టర్ ఇంద్రనీల్, యశోద హాస్పిటల్ మలక్ పేట్, అసిస్టెంట్ మేనేజర్, శివకుమార్, వైద్యులు వైద్యసిబ్బంది వనపర్తి జిల్లా వైద్య సిబ్బంది, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది,హోంగార్డు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు

- రాజకీయ కోణంలో చూడటం సరికాదు
- ఉపాధి ,పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**టీమిడియా, మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్?లో జరగనున్న మిస్ వరల్డ్ 2025 పోటీలను రాజకీయ కోణంలో చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, ఇక్కడ పర్యాటకానికి ఉన్న అవకాశాలను ప్రపంచానికి తెలిపి పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో పోటీల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వివరించారు. మే నెలలో జరగనున్న పోటీల నిర్వహణకు సకల ఏర్పాట్లు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రపంచ సుందరి క్రిస్టినా పిస్కోవా, మిస్ వరల్డ్ నిర్వాహకులు సైతం హాజరుకావటం విశేషం.

మిస్ వరల్డ్ ఈ పేరు చెబితే చాలు అందరి కళ్లు ఒక్కసారి తారల్లా మెరుస్తాయి. ముఖ్యంగా యువతీ యువకులు ఎక్కువగా ఆసక్తి చూపే బ్యూటీ పేజెంట్?లలో మిస్ వరల్డ్?ది ప్రత్యేక స్థానం. అలాంటి పోటీలకు తెలంగాణ వేదిక కానుంది. తెలంగాణ జరూర్ ఆనా పేరుతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది రాష్ట్ర ప్రభుత్వం.



### ఘన స్వాగతం పలికిన పర్యాటక శాఖ

ఈ నేపథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బేగంపేటలోని టూరిజం ప్లాజాలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ, ఛైర్మన్ జూలియా మోర్లే, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మిస్ వరల్డ్ క్రిస్టినా, పోటీల నిర్వాహకులకు తెలంగాణ పర్యాటక శాఖ తరపున ఘన స్వాగతం పలికారు.

సంప్రదాయం ఉట్టిపడేలా మహిళలతో మంగళహారతి, తిలకం అందించారు. అనంతరం సన్నాయి మేళాలతో వేదిక వద్దకు ఆహ్వానించారు. తెలంగాణ సంస్కృతిని తెలిపేలా చేనేత మగ్గాలు, హస్త కళా ఉత్పత్తులను ప్రత్యేకంగా ప్రదర్శనకు ఉంచారు. కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మే 7వ తేదీ నుంచి 31 వరకు తెలంగాణ వేదికగా జరగనున్న పోటీలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు.

### ప్రపంచానికి చాటుతాం

ఇందుకోసం దాదాపు రూ.54 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామన్న ఆయన అందులో సగానికి పైగా ప్రమోటర్ల నుంచి సేకరించనున్నట్టు వివరించారు. పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ పోటీల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక రంగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటుతామని వివరించారు. మే 7వతేదీ నుంచి 31వ తేదీ వరకు తెలంగాణలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి యువతులు పాల్గొనున్నారు. మార్చి 6,7వ తేదీల్లో హైదరాబాద్ చేరుకోనున్న పోటీదారులకు రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలకనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జానపద నృత్య కళాకారులతో భారీ పరేడ్ ని నిర్వహించనుంది.ముత్యాలతో ఫ్యాషన్ షో : మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేవారు బుద్ధవనం, చార్మినార్, రామప్ప వంటి ప్రాంతాల్లో పర్యటించనున్నట్టు తెలిపింది. తెలంగాణ చేనేతను, మెడికల్ టూరిజం, ఇక్కడ ఆహారం వంటి వాటిని ప్రత్యేకంగా మిస్ వరల్డ్ పోటీదారులకు పరిచయం చేస్తామని తెలిపిన సర్కారు హైదరాబాద్?లో అత్యంత పేరుగాంచిన ముత్యాలతో ఓ రోజు ఫ్యాషన్ షో నిర్వహించనున్నట్టు వివరించింది. ఇక మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా హైదరాబాద్ కి వచ్చిన మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా తెలంగాణలో పర్యటించంటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### చీరకట్టుతో వచ్చిన ప్రపంచ సుందరి :

అచ్చ తెలుగింటి ఆడపడుచులా చీరకట్టుతో మీడియా సమావేశానికి హాజరైన క్రిస్టినా అందరికీ నమస్కారం అంటూ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్నారు. యాదాద్రి ఆలయ సందర్శన తనకు ఎంతో సంతోషానిచ్చిందన్న క్రిస్టినా భారతదేశం ప్రపంచానికి ఎంతో స్ఫూర్తిని ఇస్తుందని తన హృదయంలో, తన జీవిత ప్రయాణంలో భారత్?కు ఎంతో ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లే మోట్లాడుతూ తెలంగాణలో పోటీలు నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.




## తెలంగాణ జనాభా కంటే ఫోన్లు అధికం

- ట్రాయ్ 2024 సెప్టెంబర్ నివేదిక
- మొత్తం సంఖ్య 4 కోట్ల పైనే

**టీమిడియా, మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో మొబైల్ ఫోన్ల సంఖ్య జనాభాను మించిపోయినట్లు ట్రాయ్ నివేదిక 2024 స్పష్టం చేసింది. ప్రతి వంద మందికి 105కు పైగా మొబైల్ ఫోన్లు ఉన్నాయని, దేశ సగటు 82 శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. వైర్ లైస్ టెలీడెన్సిటీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు కోట్లకు పైగా మొబైల్ ఫోన్లు, మరో 15 లక్షలకు పైగా ల్యాండ్ లైన్ ఫోన్లు ఉన్నాయి. రాష్ట్రంలో మూడు కోట్ల 64 లక్షలకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు.

### మొత్తం ఫోన్ల సంఖ్య 4 కోట్ల పైనే

రాష్ట్రంలో మొబైల్ ఫోన్లు వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం జనాభా కంటే అధికంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక ముఖ చిత్రం 2025లో సంబంధించిన వివరాలను పొందుపరిచారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా - ట్రాయ్ 2024 సెప్టెంబర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4 కోట్ల 19 లక్షల 40 వేలు. అందులో 96.38 శాతం అంటే 4 కోట్ల 4 లక్షల 20 వేలు మొబైల్ ఫోన్లు, 15 లక్షల 25 వేల ల్యాండ్ లైన్ ఫోన్లు అంటే 3.62 శాతంగా ఉన్నాయి.

### 96 శాతం పట్టణ ప్రాంతాల్లోనే

రాష్ట్రంలోని టెలిఫోన్ వినియోగదారుల్లో 60 శాతానికి పైగా పట్టణ ప్రాంతాల్లో, 39 శాతానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. మొబైల్ ఫోన్లకు సంబంధించి చూస్తే పట్టణ ప్రాంతాల్లో 59 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 41 శాతం వినియోగదారులు ఉన్నారు. ల్యాండ్ లైన్ వినియోగదారుల్లో 96 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండగా కేవలం నాలుగు శాతం మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. ట్రాయ్ నివేదిక 2024 ప్రకారం మొబైల్ ఫోన్ల వినియోగానికి సంబంధించి రాష్ట్ర వైర్? లైస్ టెలీడెన్సిటీ 105.32 గా ఉంది.దేశంలోనే 4వ స్థానంలో తెలంగాణ : రాష్ట్రంలో సగటున ప్రతి వంద మందికి 105కు పైగా మైబైల్ ఫోన్లు ఉన్నాయి. ఇదే సమయంలో దేశంలో ప్రతి వంద మందికి సగటున 82.07 శాతం మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఈ అంశంలో తెలంగాణ దేశంలోనే నాలుగో స్థానంలో ఉంది. గోవా 152, కేరళ 115, హర్యానా 114 శాతంతో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. 104 శాతంతో పంజాబ్ తర్వాతి స్థానంలో తెలంగాణ ఉంది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ 78.93 శాతంతో ఉంది.

### ఇంటర్నెట్ వినియోగదారులు

రాష్ట్రంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 3 కోట్ల 64 లక్షల 30 వేలుగా ఉంది. ఇందులో 97.92 శాతం బ్రాడ్ బ్యాండ్ సదుపాయం ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే నారో బ్యాండ్ సదుపాయం ఉంది. ఇంటర్నెట్ వినియోగదారుల్లో పట్టణ ప్రాంతాల్లో 63.74 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 36.26 శాతం మంది ఉన్నారని నివేదిక తెలిపింది.

## ఆస్పత్రిలో పురుగుల మందు తో హల్చల్

### -సమాచారం కోసం 14 నెలలుగా పడిగాపులు



**టీమిడియా, మార్చి20, కామారెడ్డి:**అడిగిన సమాచారం ఇవ్వడం లేదని భార్యభార్తలు పురుగుల మందు డబ్బాతో గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆస్పత్రిలో హల్చల్ చేశారు. కామారెడ్డి జి జి హెచ్ ఆస్పత్రిలో అడిగిన సమాచారం ఇవ్వడం లేదని తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి స్వప్న దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని భార్యాభర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి స్వప్న 2022 సంవత్సరంలో ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ కోసం వచ్చాననీ, డెలివరీ కోసం ఆపరేషన్ చేసిన వైద్యులు కుట్లు సరిగా వేయకపోవడంతో గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని తెలిపారు. గత సంవత్సరం నవంబర్ నెలలో సూరారం వద్ద ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మళ్ళీ ఆపరేషన్ చేయించుకున్నానని, జిల్లా ఆస్పత్రిలో తనకు ఆపేరేషన్ చేసిన వైద్యులు ఎవరో తెలుసుకోవడం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా గత 14 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నామని అన్నారు. 14 నెలలుగా ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నా.. ఫలితం లేకపోవడంతో సమాచారం ఇవ్వడం లేదని, 20 రోజుల క్రితం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కదా.. కలెక్టరే ఇస్తారు అని డాక్టర్ విజయలక్ష్మి దురుసుగా మాట్లాడారని, భార్యభర్తలు తెలిపారు. గురువారం ఇద్దరు తమకు సమాచారం ఇవ్వకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని డబ్బాతో జిజిహెచ్ హాస్పిటల్ కు రావడం జరిగిందని తెలిపారు. అక్కడే ఉన్న ఆస్పత్రి కానిస్టేబుల్ లక్ష్మణ్ రావు వాళ్ల దగ్గరకు వచ్చి వివరాలు కనుక్కోని, పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. ఏదైనా ఉంటే మాట్లాడుకోవాలని, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పారు. దాంతో భార్యభర్తలు అక్కడినుంచి వెళ్లిపోవడంతో ఆస్పత్రి వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు

- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం

**టీ మీడియా, మార్చి 20, వనపర్తి బ్యూరో :**



గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు.గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు. నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితో పాటు రేవెల్లి ఏదుల రోడ్డు , తీగలపల్లి నాగపూర్ రోడ్డు, రేవెల్లి, ఏదుల రోడ్డు, తీగలపల్లి, నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు.

వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిచే ప్రారంభిస్తామని తెలిపారు.గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యే దే అని అన్నారు.ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరఫర, 500 రూపాయలకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఒకే వేదికపై రాజకీయ శత్రువులు

- తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర సన్నివేశం

**టీమిడియా, మార్చి20,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ రాజకీయాల్లో ఆ ఇద్దరు బద్ధ శత్రువులు. విమర్శలు, ఆరోపణలు, నిందలు, కేసులు ఇలా ఇద్దరి మధ్య ప్రతిరోజు ఏదో ఒక వాదన. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అంత రాజకీయ వైరుధ్యం. తెలుగు రాష్ట్రాల్లో అందరికీ తెలిసిన ఆ ఇద్దరే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కానీ ఆసక్తికరంగా ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికను పంచుకోబోతున్నారు. అది కూడా ఒకే అంశానికి మద్దతు ఇస్తూ%ొ%శుక్రవారం(మార్చి 21) జరగబోయే సౌత్ ఇండియా జేఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు హాజరవుతారు. పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ ఒక జేఏసీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మాజీ మంత్రి కేటీఆర్‌ను కూడా ఆహ్వానించారు. ఈ ఇద్దరు నేతలు శుక్రవారం ఉదయం బయలుదేరి చెన్నై చేరుకుంటారు. అక్కడ జరిగే సౌత్ ఇండియా జేఏసీ సమావేశంలో ఒకే వేదికపై ఇద్దరు కూర్చుంటారు. అదే స్పీచ్‌పై షేక్ అండ్ ఇచ్చుకునే అవకాశం కూడా ఉంది.నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై కేటీఆర్, రేవంత్ రెడ్డి గళం విప్పనున్నారు. ఒకే అంశానికి మద్దతిస్తూ ఈ ఇద్దరు నేతలు మాట్లాడుతున్న ఒక వేదిక ఇప్పటివరకు ఇదే మొదటిది. ఇప్పటికే రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తి నెలకొంది. సౌత్ ఇండియా జేఏసీ స్టేజ్‌పై చెన్నైలో ఇద్దరు పలకరించుకుంటారా..? షేక్ అండ్ ఇచ్చుకుంటారా..? ఇద్దరు ప్రసంగాల్లో ఒకరి పేరు ఒకరు తీసుకుంటారా? ఇలా చాలా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి.ఇప్పటివరకు వరకు కూడా ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుల మాటల యుద్ధం జరుగుతోంది. వ్యక్తిగతంగా కూడా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పరిధి దాటి ఆరోపణలు%ొ% కుటుంబాలపై కూడా బురద జల్లడాలు. ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు రాజకీయ శత్రువులు ఒకే వేదికపై షేక్ అండ్ ఇచ్చుకుంటే, నవ్వుతూ పలకరించుకుంటే.. ఆత్మీయంగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ వేశామని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్ర రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశామని వివరించారు. కానీ ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసిందని సీఎం పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

: సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు గుర్తుచేశారు. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయననని తెలిపారు. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరమన్నారు. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను తాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశామని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. హెూటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నామని, సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది టీడీపీనే. నేను యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని' చంద్రబాబు తెలిపారు.ఎస్సీల కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చామని సీఎం పేర్కొన్నారు. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు. తన రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశానని తెలిపారు. ఈ అంశంలో తమకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చంద్రబాబు వివరించారు.రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకొచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటునందించాలి. పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు చేస్తాం. మరోవైపు వైఎస్సార్సీపీ సభ్యులు రోజుకు ఒకరిద్దరు మాత్రమే సభకు వచ్చారు. గవర్నర్ ప్రసంగం రోజు 11 మంది ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టారు. ఫిబ్రవరి 25న ఆ పార్టీ శాసనసభ్యులు ముగ్గురు సంతకాలు చేశారు. సంతకాలు చేశారు కానీ సభలో వారు కనిపించలేదని' చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## పేరు మారింది... పంచాయితీ మొదలయింది

**టీమిడియా, మార్చి20, అమరావతి :**



ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది..ఏపీ కేబినెట్. ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని ఆరోపిస్తున్నారు..వైసీపీ నేతలు. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు పిలుపునిచ్చింది ఆ పార్టీ..ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది.

**అప్పుడు.. ఇప్పుడు.. పేర్లుఇలా..**

2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.



## హనుమంత్ రెడ్డి కుమారుడు వివాహ విందు పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి20, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందు బుధవారం రాత్రి జేఆర్ సి కన్వెన్షన్ జూబ్లీహిల్స్ లో జరిగినటువంటి వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.